

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మరోసారి సిఎంగా జగన్ పట్టాభిషేకం చేసుకోవడం తద్యం



**నంగం మే 7 ప్రభాతవార్త** ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మరోసారి జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి కావడం తద్యమని ఆయనను ప్రజలు పట్టాభిషేకం చేసేందుకు సిద్దంగా ఉన్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో విక్రమ్‌రెడ్డికి మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి నేతృత్వంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన రోడ్డు షోలో ఆయన మాట్లాడుతు ఈ ఐదు సంవత్సరాలలో అన్నారెడ్డిపాళెం గ్రామానికి సంక్షేమం,అభివృద్ధి పనులకు 15 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి భగవంతుడు ఆశీర్వదం కూడా వుందని వేసవి తాపంలో చినుకులు పడుతున్నాయని అన్నారు. జగనన్ పేరు చెబుతే చినుకులు పడతాయని,చంద్రబాబు పేరు చెబితే కరువు వస్తుందని ఆయన ఎద్దేవ చేశారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో చెప్పిన మ్యానిపెస్టు ఏరోజు అమలు చేయలేదని అన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన ప్రతి హామి నెరవేరుస్తు ముందుకు వెళుతున్నారని అన్నారు. 3658 కిలో మీటర్ల పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. చంద్రబాబునాయుడు వస్తే పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఈరెండు నెలలో 40 మంది వృద్దులు పెన్షన్‌కోసం వచ్చి మృత్యువాత పడ్డారని ఆయన స్పష్టం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే వాలింటర్ల ద్వారా పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్నారెడ్డిపాళెం బిసికాలనీ పక్కడ డ్రైన్‌కి రివిట్ మెంట్ గోడ ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. అలాగే రోడ్లు,డ్రైన్‌లు పూర్తి స్దాయిలో చేయిస్తానని హామి ఇచ్చారు. గ్రామంలో ఘన స్వాగతం పలికిన ప్రజలందరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, మదుసూదన్‌రెడ్డి, రావుల ప్రసాద్ గౌడ్ ,ఖరిముల్లా,మల్లికార్జున, సొసైటీ అద్యక్షులు శివకుమార్‌రెడ్డి, ఎం దేవసహాయం పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## ముస్లీంల గుండెల్లో జగన్ చిరస్థాయిగా నిలిచిపోయారు



**నెల్లూరు రూరల్, మే 7, ప్రభాతవార్త** ముస్లీం మైనారిటీలకు సంబంధించిన పథకాలు కొనసాగిస్తు న్నామని జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నిమిషం నుండే ముస్లీంల గుండెల్లో జగన్మోహన్ ఒరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయాడు అంటూ ముస్లీం మైనారిటీ నాయకులు తెలిపారు. మంగళవారం నెల్లూరు మినర్వా గ్రాండ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముస్లిం నాయకులు మౌలానా సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముస్లీంలు నివసించే ప్రాంతాలకు వచ్చి ముస్లింలకు అండగా నిలుస్తానంటున్నారు. బిజేపితో జతకట్టిన మీరు ముస్లీంలకు ఏం న్యాయం చేయగలరని ఆయన ప్రశ్నించారు. బిజేపి మతతత్వ పార్టీ మోడీ ముస్లీం మైనారిటీలకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తుంటే ఆయనతో జత కట్టిన చంద్రబాబు నాయుడు మాకు ఏ విధంగా న్యాయం చేయగలరని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ముస్లీం మైనారిటీ నాయకులు ఆలోచించి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి ముస్లీం మైనారిటీలకు అన్ని రకాల అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ జియా ఉల్ హక్, మౌలానా జాకీర్ సాహెబ్, మౌలానా ఖలీల్ సాహెబ్, మౌలానా సనావుల్ల సాహెబ్, మౌలానా హస్నన్ సాహెబ్ పాల్గొన్నారు.

## వర్గ విబేధాలతో రచ్చకెక్కిన తెలుగు తమ్ముళ్లు..?



**సైదాపురం, మే7, ప్రభాతవార్త** మండలంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న వర్గ పోరు విబేధాలతో తెలుగు తమ్ముళ్ల మధ్య అంతర్గత వివాదాలు రోజురోజుకు తారా స్థాయికి చేరుకుంటూ రచ్చకెక్కుతున్న సంఘటన నెలకొంటుంది. టీడీపీలో ప్రతి గ్రామంలో రెండు వర్గాలు ఉండటంతో సమన్వయలోపంతో ఒకరిపై ఒకరు బాహాబాహీగా దిగుతూ పార్టీ పరువును రోడ్డుకు లాగుతున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో రాపూరు మాజీ ఏఎంసీ చైర్మన్ బెల్లంకొండ మస్తాన్‌నాయుడు ఆధ్వర్యంలో వారి అనుచరులు సుమారు 500 మంది కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రామసాగరం గ్రామంలో బెల్లంకొండ మస్తాన్‌నాయుడికి గ్రామ మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం నాయుడి మధ్య కొన్ని రోజులుగా వర్గ పోరు సాగుతున్న నేపధ్యంలో సోమవారం వెంకటగిరి టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇరు వర్గాలను పిలిచి రాజీ ప్రయత్నం చేసిన ఫలితం లేనట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా బెల్లంకొండ మస్తాన్‌నాయుడు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, అయినప్పటికి తమ వర్గానికి సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో అనుచరులతో కలిసి రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు. ఆయనతో పాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు సరుపూరు జనార్ధన్‌నాయుడు, బూత్ కన్వీనర్ కురుగొండ్ల ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ దుత్తులూరు గోపాల్‌నాయుడు, మాజీ వైస్ సర్పంచ్ రాయపనేని వెంకటేశ్వర్లు నాయుడు, ఒకటో మాజీ ఆయకట్టు చైర్మన్ రాయపనేని సుబ్రహ్మణ్యంనాయుడు, రెండు మాజీ ఆయకట్టు చైర్మన్ మణినాయుడు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పచ్చ సిద్దయ్య నాయుడు, రవణప్ప నాయుడు తదితర పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేశారు. దీంతో టీడీపీకి పెద్ద షాక్ తగిలినట్లు అయింది. ఇలాగే పార్టీలో సమన్వయం లేకుండా సాగితే రానున్న ఎన్నికల్లో టీడీపీ ఓట్లు భారీ స్థాయిలో గల్లంతయ్యే అవకాశం ఎంతైనా ఉంది.

## అధికారం కూటమిదే..



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త - వైద్యం :** రాష్ట్రంలో టిడిపి, జ నసేన, బిజేపిల ఎన్డీయే కూటమిదే అధికారమని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి నగరం ఎమ్మెల్యే అభ్యర్ధి కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. మంగళవారం నగరంలోని 47వ డివిజన్‌లో షరణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల నాయకులు చంద్రబాబు నారాయణాలేని, తెలుగుదేశం హయాంలో ఉచితంగా అందించిన ఇసుకను వైసిపి ప్రభుత్వం ట్రక్కు 40 వేల చొప్పున అమ్ముకొని నిరుపేదల వద్ద నుండి లక్షలాది రూపాయిలు దోచుకున్నారని, నెల్లూరు నగర అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని జగన్ ప్రభుత్వంతో అన్ని రకాలుగా విసిగిపోయారన్నారు. టిడిపి ప్రభుత్వం లక్షలకు అమ్ముతున్నారాన్నారు. 2014 - 19 కాలంలో నెల్లూరు నగరాన్ని ఎండ్ టు ఎండ్ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంతో అభివృద్ధి చేసింది నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలో నిరుపేదల కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన 47 వేల టిడ్కో ఇళ్లను ప్రజలకందించేందుకు సిద్ధం చేస్తే వైసిపి ప్రభుత్వం వాటిని మూలన పడేసారని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వం మన మేనిఫెస్టోలో అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా మహిళల సాధికారత కోసం నెల నెల 1500 ఆర్థిక చేయూత ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలను తీసుకురానున్నారన్నారు. ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు సొంత అడపడుచల ఆదరిస్తున్నారని మీరు ప్రచారానికి రావాల్సి న అవసరం లేదని మేము తెలుగుదేశం పార్టీకే ఓటేస్తామని ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగర అభ్యంర్ధి పొంగూరు నారాయణ ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను ఆమె కోరారు.

## పోస్టల్ ఓటింగ్ సెంటర్ ను పరిశీలించిన ఆర్.ఓ



**నెల్లూరు కార్పొరేషన్,మే 7 ప్రభాతవార్త** సా ర్వత్రిక ఎన్నికల 2024 నేపథ్యంలో 117- నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం కు సంబంధించి ఎసెన్షియల్ సర్వీసెస్ సిబ్బంది కోసం స్థానిక నవాబు పేట లోని బి.వి.ఎ స్.బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి వికాస మర్మత్ మంగళవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియ విధా నం,సౌకర్యాలను ఆర్.ఓ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీపీ దేవికుమారి,ఎస్ ఈ,సం పత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు

### ..ఎన్నికల ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా





**నెల్లూరు క్రైమ్,మే 7,ప్రభాతవార్త:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులకు దీపక్ మిశ్రా పోలీస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహజంచారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా నిబద్ధతో పోలీసు అధికారులు పనిచేయాల న్నారు.సాధారణ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించాలని పోలీసులకు సూచించారు.ఎన్నికల్లో రాజకీయాలకు,కుల మతాలకు అతీతంగా పోలీసు అధికారులు పనిచేయాలన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు శాంతియూత వాతావరణం ఎన్నికల నిర్వహించడానికి పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు గుంపులుగా నిలబడి ఉండకుండా ప్రశాంతంగా ఓటుకు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ కు పటిష్టమైన భద్రత కల్పించాలని ఆయన అన్నారు.పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూములకు వెళ్లే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల వాహనాలు మార్గమధ్యంలో ఆపకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు స్ట్రాంగ్ రూములకు తీసుకువెళ్ళ్రవాహనాలకు సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు.జిల్లాలో పోలింగ్ నిర్వహంచడానికి 2 వేల 470 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసామ న్నారు.జిల్లాలో ఒకే ప్రాంతంలో మూడు,నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట సీసీ కెమరాలు ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.ఈ సంమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్.పి ఆరిఫ్ హ ఫీస్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు,మద్యం అక్రమ రవాణా జరగకుండా 18 చెక్‌పోస్లను ఏర్పాటు చేశామ న్నారు.జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3 ఎస్.ఎస్.టి,3ఎఫ్.ఎస్.టి టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.జిల్లాలో 2 వేల 470 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.వీటిలో 450 సమస్య పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నా రు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పోలీస్ సిబ్బంది తో పాటు ఎన్.ఎస్.ఎస్ , ఎన్.సి.సి వాలం టీర్ల సేవలను వినియోగించుకుంటామన్నారు.ఎన్నికల సందర్భంగా అనుమానం ఉన్న వ్యక్తులను మైండోవర్ చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో లైసెన్స్ ఉన్న తుపాకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్విక్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ బృందాలు సంఘటనలు జరిగిన పది నిమిషాల్లో ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుంటారని ఆయన తెలియజేశారు.జిల్లాలో ఎన్నికల సందర్భంగా పోలీస్ ప్రణాళికను జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముందుగా కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరుగుతున్న కార్యక్రమాలను రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు పరిశీలించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక పోలీస్ పరిశీలకులు అశోక్ టి.దూదే, గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాటి జిల్లా అదనపు ఎస్పి సౌజన్య,నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి,కావలి డిఎస్పి ప్రసాదు,ఆత్మకూరు డిఎస్పి కోటారెడ్డి,కందుకూరు డిఎస్పి.ఏ శ్రీనివాస్,ఏ.ఆర్ డి ఎస్.పి.పి వెంకటేశ్వరరావు,ట్రాఫిక్ డిఎస్పి ఏ.శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# బుర్రా మధుసూధన్‌తో కలిసి కందుకూరు అభివృద్ధికి కృషి



**ఉలవపాడు, మే 7, ప్రభాతవార్త** రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగించేందుకు మళ్లీ జగన్మోహన్ం రెడ్డిని గెలిపించుకోవాలని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండల కేంద్రంలో మంగళవారం ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మదుసూధన్ యాదవ్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా వైఎస్ ఆర్‌సిపి అభ్యర్థులకు ప్రజలు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ పొరపాటున టిడిపి అధికారంలోకి వస్తే అమలు కాని హామీల అమలు చేయకపోగా ప్రస్తుతం ఉన్న పథకాలను రద్దు చేస్తారని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగా లంటే మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. సిఎం జగన్ మీద చంద్రబాబు అనవసర వ్యాఖ్యాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎదుట వ్యక్తికి గౌరవం ఇవ్వని 40 సంవత్సరాల అనుభవం ఎందుకని ఆయన చంద్రబాబుని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో 87 శాతం ఇండ్లకు ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమం సమతుల్యం చేసుకుంటూ సుపరిపాలన సాగించాయని వెల్లడించారు. ఉలవపాడులో మామిడి పరిశోధన కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తాను. అలాగే 70 కోట్లతో మామిడి ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరులో పారిశ్రామిక వేత్తలు హైదరాబాదు, కర్నాటక, తమిళనాడులో పెట్టుబడులు పెడుతున్నారు. వారందరిని నెల్లూరుకి తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టించి పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఐటి, సేవా రంగం కోసం ఐటి హబ్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరులో టిడిపి నాయకత్వం లేదు. మా పార్టీ నుండివెళ్లిన వాల్లకే టిడిపి అభ్యర్థులుగా పోటీ చేయిస్తున్నారు.

**టిడిపివి అమలు కాని హామీలు - బుర్రా..** బుర్రామధుసూధన్ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా, జగన్ ఆశీస్సులతో మీ ముందుకు వచ్చాను ఆశీర్వదించాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీలను చంద్రబాబు ఎప్పుడు నెరవేర్చలేదు. ఇప్పుడు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సిఎం జగన్ 2019 నుండి ఇప్పటి వరకు సంక్షేమ పాలన సాగిస్తున్నారు. జగన్ పాలనలో జరిగిన మంచిని గుర్తు చేసుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీదా మస్తాన్ రావు మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలులో భాగంగా సిఎం జగన్ బీసీ అబ్యర్థి అయిన బుర్రా మధుసూధన్ యాదవ్‌ని అభ్యర్థిగా నిలబెటట్టారని చెప్పారు. సామాజిక న్యాయం జరిగేది ఒక్క వైసిపి లోనేనని చెప్పారు. వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు రావాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావాలని చెప్పారు. పార్టీ ఎస్సీ విభాగ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ నిజమైన మట్టి మనిషి మధుసూధన్ యాదవ్ అని చెప్పారు. బిజేపి మళ్ళీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ప్రమాదం పడే అవకాశం ఉందన్నారు.

## ప్రజల భూముల్ని కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.. ప్రజలారా మేలుకొండి !



**కావలి, మే 7 ప్రభాతవార్త** రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకోవాలో అన్న ఆ లోచనలలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని, కొత్త గా ప్రజల భూములు కాజేసేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారని ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం కావలి రూరల్ మండలం చౌదరిపాళెంలో బిజెపి, జనసేన, టిడిపి నేతలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార రథంపై, ఎడ్ల బండిపై ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను అందజేసి అవగాహన కల్పించారు. ఆయనకు అడుగడుగునా జనం స్వాగతం పలికారు. గజమాలలతో, దుశ్శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. మహిళలు హారతులు ఇచ్చారు. పూలవర్షం మధ్య కావ్యకు స్వాగతం పలికారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కావలి నియోజకవర్గ రూపురేఖలను మారుస్తానన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మన రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ప్రజల భూముల్ని కాజేసేందుకే ఈ చట్టాన్ని తెచ్చారన్నారు. చౌదరిపాళెం గ్రామాన్ని మున్సిపాల్టీ నుండి వేరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తానన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనతో పాటు ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా అభివృద్ది లేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారన్నారు. యవతకు ఉద్యోగాలు లేవన్నారు. పొరపాటున మరోసారి వైసిపికి అవకాశం ఇస్తే రాష్ట్రం అంధకారమవుతుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డిఎస్సీపై చేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన వృద్దాప్య పింఛను 4 వేలతో పాటు అన్ని హామీలు నెరవేర్చడం జరుగుతుందన్నారు.

**కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి పంపాలి...** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అరాచకాలు, అక్రమాలకు అడ్డుఆపులేకుండా పోయిందని కావ్య కృష్ణారెడ్డి మండిపడ్డారు. దళితులు, జర్నలిస్టులపై దాడులు చేయించారన్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలు తరలింపులతో కోట్లు సంపాదించారన్నారు. దశాబ్దకాలంగా పెండింగ్‌లో వున్న పెద్దపవని ఫ్లైవోవర్ బ్రిడ్జి, తుమ్మలపెంట రోడ్డు, ట్రంకురోడ్డు విస్తరణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్న చందంగా వున్నాయన్నారు. కమీషన్లకు కక్కుర్తిపడి ఎమ్మెల్యే అభివృద్ధిని కాలరాశారన్నారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధిపై ఎమ్మెల్యే ఏ మాత్రం దృష్టి లేదన్నారు. మరోసారి ప్రతాప్‌రెడ్డికి అవకాశం కల్పిస్తే కావలిలో ఏమి మిగలదన్నారు. అందుచేత ప్రతాప్‌రెడ్డిని ఈ ఎన్నికలలో తగిన బుద్ధిచెప్పి చిత్తుచిత్తుగా ఓడించాలని కావ్య పిలుపునిచ్చారు. ఒక్క అవకాశం ఇస్తే కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవుల రామకృష్ణ, బొట్లగుంట శ్రీహరినాయుడు, కండ్లగుంట మధుబాబునాయుడు, గోరంట్ల రాంబాబు, మండవ వాసు, గొంది చందు, పోకూరి రాంబాబు, కొర్రపాటి శ్రీకాంత్, మండవ నవీన్, జనసేన నేత ఎం.వి.సిద్దు, బిజెపినాయకులు సి.వి.సి.సత్యం,టిడిపి,బిజెపి,జనసేనపార్టీలనేతలు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ అధికారంలోకి వస్తే అమరావతే రాజధాని



**దుత్తలూరు,మే7,ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్ని కల ప్రచారంలో భాగంగా దుత్తలూరు మండల కేంద్రంలో టిడిపి తలపెట్టిన ర్యాలీ దద్ధరిల్లింది .దుత్తలూరు గ్రామంలోని కృష్ణమందిరం నుండి దుత్తలూరుసెంటర్‌కు ర్యాలీ నిర్వహించారు. దుత్తలూరు మండల నాయకత్వంలో నిర్వ హిం చిన ఈర్యాలీలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఉదయగిరి ఉమ్మడిఅభ్యర్థి కాక ర్ల సురేష్,మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,కంభం విజయరామిరెడ్డి రాష్ట్ర కార్యని ర్వహక కార్యదర్శులు పొన్నుబోయిన చంచలబాబు యాదవ్ మేకాపాటి శాంతకుమారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు పాల్గొన్నారు.ఈ ర్యాలీలో భారీ ఎత్తున బాణాసంచాలు,పూలవర్షాలు,గజమాలలతో అతిధులను ఘనంగా సన్మానించారు.బ్యాండ్ మేళంతో స్వాగతం పలికారు.అనంతరం దుత్తలూరు సెంటర్లో ప్రచారరథంపై నుండి నెల్లూరు జిల్లా ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం,కూటమి,వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తే ప్రధానమంత్రి నరేంద్రమోధీ రాజమహేంద్రవరంలో సభలో ప్రకటించిన విధంగా అమరావతి రాజధానిగా ఉంటుందన్నారు.రాష్ట్రంలో వేగవంతంగా అభివృద్ధి చెందాలంటే డబల్ ఇంజన్ ప్రభుత్వం రావాలన్నారు.రాష్ట్రానికి దిశ మార్చగలిగిన నాయకుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు.చంద్రబాబునాయుడు బ్రాండ్‌ను అధికారంలోకి తీసుకుని వస్తే రాష్ట్రంలో అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని యువతకు ఉద్యోగాలు దొరుకుతాయని ఆయన పేర్కొన్నారు.మే13న జరిగే ఎన్నికల్లో టిడిపిని ఆదరించి రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీ అందించాలని అభ్యర్థించారు.ముందుగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి వేరే కారణాలు అవసరం లేదని,మంచినీటి సమస్య ఒక్కటి చాలన్నారు.నిత్యఅవసరమైన మంచినీటిని అందించలేని ఈ ప్రభుత్వ నాయకులు మనకు అవసరంలేదన్నారు.ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 50గడపలు ఉన్న ప్రతి గ్రామంలో మంచినీటి వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు.అభ్యర్థులను చూసి మీరు ఓటు వేయాలని ప్రార్థించారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు.అంతకుమునుపు మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,కంభం విజయరామిరెడ్డిలు మాట్లాడుతూ ధర్మరాజులాంటి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకుంటే ఉదయగిరి అగ్రగామిగా నిలుస్తుందన్నారు.నిత్యం కేసులతో కోర్టుల చుట్టూ తిరిగే విజయసాయిరెడ్డి కావాలో పెద్దన్నలాంటి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కావాలో మీరే తెలుసుకోవాలన్నారు.అదే విధంగా ప్రజా సైనికుడు కాకర్ల సురేష్ ఎంతోమంది అభాగ్యులను ఆదుకుని వారి ఇంట అపద్బాంధవుడు అయ్యాడని,పేదవారి కడుపునింపి అన్నదాత అయ్యాడన్నారు.బ్యాలెట్ పై రెండో నెంబర్ గుర్తుపై సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని,కాకర్ల సురేష్‌కు మద్దతిచ్చి ఆశీర్వదించాలన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో ఆడబిడ్డలకు అన్యాయం జరిగిందని తెలిపారు.మద్యం అధిక ధరలకు విక్రయిస్తూ ఎంతోమంది ఆడబిడ్డల పసుపు కుంకాలు తీసిన వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వేనాటి సతీష్‌రెడ్డి ,మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం,చీకుర్తి రవీంద్రబాబు,రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి,కంభం అనసూయమ్మ,ఉండేలా గురవారెడ్డి,జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి,చేజర్ల భాస్కర్‌రెడ్డి,చేజర్ల మల్లికార్జున,బిజెపి అధ్యక్షులు హరిగోపాల్,జనసేన అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్నకుమార్,టిడిపి,జనసేన,బిజెపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి! జగన్‌మోహన్‌రెడ్డి సిఎం కావాలని ఆశీర్వదించండి



**బుచ్చి మే 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం శాంతినగర్‌లో వైసిపి నాయకులు యరటపల్లి శివకుమార్‌రెడ్డి నేతృత్వంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కుమారస్వామి ఆశీర్వాదం కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని, అలాగే విజయసాయిరెడ్డి ఎంపి గా విజయం సాధించాలని, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మంచి మెజార్టీతో గెలవాలని దీవించాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్‌రెడ్డి,కో ఆప్షన్‌మెంబర్ దస్తగిరి మాట్లాడుతు భగవంతుడి ఆశీస్సులు వైసిపికి ఉన్నాయని తప్పకుండా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు తిరుమలరెడ్డి, షేక్ షబ్బీర్, షేక్.అన్వర్, మల్లి,షారు, అఖిల్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## తన తండ్రి కావ్యను ఎమ్మెల్యేగా గెలిపించండి! గిరిజన కాలనీ రూపురేఖలు మారుస్తాం !

**కావలి, మే 7 ప్రభాతవార్త :** తన తండ్రి కావ్య కృష్ణారెడ్డికి ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొనదిన్నె గిరిజన కాలనీ రూపురేఖలు మారుస్తామని కావలి ఎన్డీఎ కూటమి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి కుమార్తె సంహితారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం కావలి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి,జనసేన, బిజెపి నేతలతో సంహితారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కావలి పట్టణ 6వ వార్డులోని కొనదిన్నె గిరిజన కాలనీలోని ప్రతి ఇంటికి ఆమె వెళ్లారు. తెలుగుదేశం పార్టీ సూపర్‌సిక్స్ మేనిఫెస్టోను అందజేసి అవగాహన కల్పించారు. ఒక్కసారి తన తండ్రి కావ్యను ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే గిరిజన కాలనీ అన్ని వసతులతో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గిరిజనులకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందన్నారు. ఈ ఎన్నికలలో మళ్లీ నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. బ్యాలెట్ పేపర్‌లో 2వ పేరు కావ్యది అని, ఎంపి బ్యాలెట్ పేపర్‌లో వేమిరెడ్డిది 2వ పేరు అని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఇద్దరిని అఖండ మెజార్టీతో గెలిపించాలని సంహితారెడ్డి రెండు చేతులు జోడించి ఓట్లు అభ్యర్థించారు. కావలి నియోజకవర్గం, కావలి పట్టణం అభివృద్ధి కావాలంటే కావ్య కృష్ణారెడ్డికి ఓటేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు తెలుగుదేశం పార్టీ పట్ల ఆదరణ చూపిస్తూ స్వాగతం పలకడం ఎంతో ఆనందంగా వుందన్నారు. వృద్దుల దగ్గరకు వెళ్లి అవ్వా..అమ్మ...తాత అంటూ ఇక నుంచి 4 వేల రూపాయలు పెన్షన్ చంద్రన్న అందిస్తారన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి కావ్య కృష్ణారెడ్డిని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. అందరిని చేతులు పట్టుకొని ఓటు వేయాలంటూ ఆమె అభ్యర్థిస్తున్న తీరుకు మంచి స్పందన లభిస్తుంది.



## వేమిరెడ్డి ,కాకర్ల తో నే అభివృద్ధి సాధ్యం



**వరికుంటపాడు,మే7,ప్రభాతవార్త :** తెలుగుదేశం,జనసేన,బీజేపి ల ఉమ్మడి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కాకర్ల సురేష్‌లతోనే అభివృద్ధి సాధ్యమని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ అన్నారు.మంగళవారం మండలంలోని గణేశ్వరపురం,నారసింహాపురం గ్రామల్లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాతపూడి డేవిడ్ మాదిగ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై స్పందించనీ జగన్‌మోహన్‌రెడ్డికి మాదిగల ఓటు అడిగే హక్కు లేదనీ ,తమను మోసం చేసిన వారికన్నా తమకు అండగా నిలిచిన చంద్రబాబునాయుడు ను గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ నేతలు గంగపట్ల సింహాద్రి,బర్రె అర్జున్,గోచిపాతల ఆనంద్‌రావు,కాకి అంకయ్య,కాకి నవీన్,నందిపాటి అకిల్,నందిపాటి అవినాస్,నందిపాటి సుమంత్,బొడ్డు జేమ్స్,గంగపట్ల నాగరాజు,డి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సూపర్‌సిక్స్ పథకాలు అద్భుతమైనవి



**సీతారామపుం మే 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సీతారామపురంలో తురకపాళెం, హరి జనవాడ, మహిళా విభాగం ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న మాజీ జడ్‌పిటిసి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు వివరిస్తు రాష్టం ఆర్దికంగా స్దిరపడాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని గ్రామాలలో అరాచకాలు తగ్గుతాయని, నిరుద్యో గులకు ఉపాధీ అవకాశాలు మెరుగు పడతాయని అందువలన ప్రజలందరు ఆలోచించి టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ది కాకర్ల సురేష్‌ని ఎంపి అభ్యర్దిని,వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ప్రజలు మనస్పూర్తిగా ఆదరించాలని అన్నారు. అలాగే చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. మండల కో ఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు,మాజీ జడ్‌పిటిసి సభ్యులు కలివెల జ్యోతి, సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి బాగ్యకుమారి, సింగాల నాగేష్, నాయకులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతం పెంచేలా ప్రత్యేక దృష్టి



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లలో మరింత అవగాహన పెంచి ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. స్థానిక ఆర్‌వో కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో తక్కువ ఓటింగ్ శాతం అయిన ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార రథం ద్వారా ప్రజలకు మరింత అవగాహన పెంచేలా చర్యలు కూడా తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఒక్కొక్క మండలంలో మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా బుచ్చిరెడ్డి పాలెం మండలంలో ప్రత్యేకంగా పింక్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రంలో మొత్తం మహిళా ఉద్యోగులే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా ఈ మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు ముఖ్య ఉద్దేశం ఓటర్లకు పోలింగ్ కేంద్రాలపై అవగాహన పెంచేందుకే ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బూత్ లెవల్ అధికారుల ద్వారా ఇంటింటికి స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 1.75 లక్షల ఓటరు స్లిప్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఓటరు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఆకట్టుకున్న ర్యాలీ



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం తూర్పు అరుంధతివాడ, చుండుగుంట, విఘ్నేశ్వరపురం, చెర్లోపాలెం, పాటూరు గ్రామాల్లో మంగళవారం పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరుతూ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ర్యాలీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు చేబూని ఉత్సాహంగా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ర్యాలీలో ప్రసన్నకుమార్‌రెడ్డికి పూలవర్షం కురిపిస్తూ హారతులు ఇస్తూ, గుమ్మడికాయల దిష్టి తీస్తూ కొనసాగింది. ఈ ర్యాలీలో వైసీపీ పార్టీకి చెందిన సీనియర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ సలహాలు సూచనలు పాటించాలి

**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ వేసవి సమయంలో వైద్య ఆరోగ్య శాఖ, ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సలహాలు, సూచనలను గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని జిల్లా టీబీ, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మధ్యాహ్న వేళల్లో ఎక్కువ సేపు బయట ఇరగకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సిబ్బంది కూడా గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ పట్ల మరింత అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ శిబిరంలో కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఆయన ఆ శిబిరాన్ని నిశితంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. మొత్తం ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ లక్ష్మీప్రసన్నతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## సజావుగా సాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ




**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మంగళవారం కూడా కొనసాగింది. మొత్తం 2686 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 2563 ఓట్లు పోస్టల్ బ్యాలెట్‌లు పోల్ అయ్యాయని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ తెలిపారు. అదేవిధంగా ఫారం-12 80 మంది దరఖాస్తు చేసుకున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అత్యవసర సర్వీసుల కోసం స్థానిక ఆర్‌వో కార్యాలయంలో ప్రత్యేక కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు 29 మంది ఉండగా మంగళవారం 12 మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారన్నారు. స్థానిక పాలిటెక్నిక్ కేంద్రంలో ఈవీఎం సంబంధించి కార్యక్రమం పూర్తయిందని, వాటిని కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య భద్రపరచడం జరిగిందన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని మొత్తం పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 75 సమస్యాత్మక కేంద్రాలుగ గుర్తించడం జరిగిందని, ఆయా కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ సౌకర్యాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని, ఈ ప్రక్రియ ఈ నెల 9లోగా పూర్తవుతుందన్నారు. అత్యవసర సర్వీసులు నిర్వహించే ఉద్యోగులు కోసం ఈ నెల 9వ తేది వరకు ఆర్‌వో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కోసం ఒక కేంద్రం ఉంటుందన్నారు. మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌వో కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధుసూదన్‌రావు, రవికుమార్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవా కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. భక్తమండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం కడుకమనీయంగా దేవస్థానం ప్రాంగణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## రాజేష లిలోతియాను కలిసిన బాల సుధాకర్

**నెల్లూరు రూరల్,మే 7,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 13న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో నెల్లూరుకు విచ్చేసిన అఖిల భారత కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేష్ లిలోతియా, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘం తెలంగాణ పిసిసి చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ ను మర్యాదపూర్వ కంగా కలిసిన నెల్లూరు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, పిసిసి సభ్యులు బాల సుధాకర్ కలిశారు. మంగళవారం నెల్లూరు నగరంలో డి.ర్ ఉత్తమ హోటల్లో వారిని కలిసి పుష్పగుత్యం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మే 13న జరగబోయే ఎన్నికల పై నెల్లూరు జిల్లా రాజకీయాల పలువంశాల పై వారితో చర్చించారు.



## గండిపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసిన డాక్టర్ శివకల్పన



**ఉదయగిరి, మే 7, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివకల్పనారెడ్డి ఆశవర్కర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను కేటాయించిన లక్ష్యాలను నూరుశాతం పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు వడదెబ్బ భారిన పడే అవకాశం ఉందని వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద అవగాహన కల్పించాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకుని ప్రజలకు అందించాలని సూచించారు.గర్భిణుల నమోదు సకాలంలో పూర్తిచేయడంతోపాటు యాప్‌లో నిర్వహణ సజావుగా ఉండాలని అన్నారు.అడల్ట్ బిసిజి వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించి వ్యాక్సిన్ ప్రతి ఒక్కరు వేయించుకునే విధంగా చూడాలని కోరారు.సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద నిర్ధేశించిన సిబ్బంది ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాలని కోరారు.అలాగే పలు వైద్యం సంబంధించిన అంశాలపై చర్చించి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి వెంకటసుబ్బయ్య,ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నయ్య,అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆకర్షిస్తున్న సూఫర్ 6పథకాలు



**కలిగిరి, మే 7, ప్రభాతవార్త :** టిడిపి అదినేత నారాచంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిని ఎన్నికల మ్యానీ పోస్టో సూఫర్6 పథకాలు ప్రజలు ఎంతగానో ఆకర్షితులౌతున్నారని తెలుగుదేశంపార్టీ ఉదయగిరి అభ్యర్థి కాకర్లసురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ తెలిపారు. మంగళవారం కలిగిరి మండంలోని శిద్ధనకొండూరులో ప్రవీష ఎన్నీల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎంతగానో విసిగిపోయారన్నారు.ప్రతి వస్తువు ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. మద్యతరగతి బతుకులు ఇబ్బందిగా మారాయన్నారు.నిత్యావసర ధరలు ఆకాశంలో ఉండగా పేదలసంపాదిన నేలమీద ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఒక్కచాన్సు అంటూ ప్రజలను మోసగించారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీఇ గెలిపించాలని మరలా మునందరి ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోఏ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి యంఎల్ఏ అబ్యర్థిగా కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్దిగా గలిపించాలన్నారు. కాగా శిద్ధకొండూరు గ్రామానికి వచ్చిన కాకర్ల ప్రవీణ, ఆమె కుమార్తెకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు ఎన్నికల ప్రచారంలో పెద్దఎత్తున పాల్గొనగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పువ్వాడి మోహన్,గొట్టిపాటి రంగారావు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు నాయుడు, బాలనాయుడు,త్రోవగుంట మాల్యాద్రి, రూపిశెట్టి రాము, అంబటి మాల్యాద్రి, అంబటి మోహన్ , అంబటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిలక్ష్మీపురం ఫారెస్ట్‌లో చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి మృతి

**కావలి, మే 7 ప్రభాతవార్త :** కావలి మండలం అడవిలక్ష్మిపురం గ్రామ రైల్వే గేటు సమీపంలో దక్షిణ వైపు గల ఫారెస్ట్‌లో జామాయిల్ చెట్టుకు ఉరివేసుకొని గుర్తు తెలియని 55 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావుగౌడ్ కేసు నమోదు చేశారు. చనిపోయిన వ్యక్తి బిస్కెట్ కలర్ ఫుల్‌హ్యాండ్ చొక్కా ధరించి డ్రాయర్ వేసుకొని వున్నట్లు పోలీసులు తెలిపారు. దాదాపు 7-10 రోజుల క్రిందట ఉరివేసుకొని చనిపోయినట్లుగా వుందని తెలిపారు. కావలి మండలం రుద్రకోట విఆర్వో జనార్దన్ ఫిర్యాదును పురస్కరించుకొని రూరల్ సిఐ శ్రీనివాసరావు గౌడ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు

## తెలుగుదేశం ప్రభుత్వం! సామాన్యుల ప్రభుత్వం! ప్రశాంతిరెడ్డి



**కొడవలూరు మే 7 ప్రభాత వార్త :** తెలుగుదేశం ప్రభు త్వం, సామాన్యుల ప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధి సమ పాలల్లో, సమర్థవంత చేసే ఏకైక నాయకుడు, చంద్రబా బు నాయుడు అని, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే కోవూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని, పల్లెలను. పట్టణాలుగా చేసుకోవచ్చునని కోవూరు ఉమ్మడి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిక. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడవలూరు మండలంలోని పెమ్మారెడ్డివాలెం, బసవాయ పాలెం, వెంకన్నపురం గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మిత్రపక్ష జనసేన, బీజేపీ స్థానిక నాయకులతో, కార్యకర్తలతో అమెకు ఘన స్వాగతం పలుకుతూ, గజ మాలలతో సత్కరిస్తూ ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అయిన వెంటనే. అంతేకాకుండా గ్రామాలలో ప్రతి ఒక్కరికి 3సెట్లు భూమిలో నాణ్యతమైన ఇల్ల నిర్మాణాలు చెయిస్తానని హామీ ఇచ్చారు, గ్రామ ప్రజలకు స్మశాన వాటికలకు మౌళిక సదుపాలయాలు చేస్తా నన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల ప్రభుత్వం అని వెల్లడించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించాల అంటే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలి అన్నారు. "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారింటీ "లోని సంక్షేమ పథకాలను అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. అంతేకాక నియోజకవర్గంలో ఎక్కడకి వెళ్ళినా శవాలను పూడ్చి పెట్టేందుకు స్మశాన వాటికలు సరిగా లేవని గ్రామ ప్రజలు అవేదన చెందుతున్నారు అని, అంతేకాక త్రాగు నీరుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాక డ్రైనేజ్ సరిగా లేదన్నరు. ఒక్కొక్క చోట, వీది దీపాలు లేకుండా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. రాజకీయం అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలు తీర్చే విధంగా ఉండాలే తప్పా, ప్రజలను ఓటు కోసం ప్రజలను మోసగించ కూడదు అని పేర్కొన్నారు. ముఖ్యంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇప్‌కో సేజ్ పరిశ్రమలను మండలంలో తీసుకోచ్చి, తద్యారా నియోజకవర్గంలోని యువతీ, యువకులకు ఉద్యోగ అంకాశాలు కల్పించాలన్నది అయన కల అని అన్నారు. కాబట్టి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినిగా నన్ను గెలిపించాలని కోరారు. మీ ఓటును సైకిల్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరేంద్రరెడ్డి, జీ.వి.ఎన్. శేఖర్‌రెడ్డి, బసవాయపాలెం నాయకులు సతీష్‌రెడ్డి, పద్మనాభసత్రం నాయకుడు కృష్ణా, కోడూరు సుధాకర్‌రెడ్డి, యాల్లాయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, మిక్కిలింపేట గ్రామ సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, చెక్కా మధన్‌మోహన్, స్థానిక టీడీపీ మిత్ర పక్ష జనసేన, బీజేపీ నాయకులతో, కార్యకర్తలతో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు టిడిపిలో చేరిక




బిట్రగుంట, మే 7 ప్రభాతవార్త : బోగోలు మండలంలో సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడే కొద్ది వైసిపి నుంచి నేతలు టిడిపిలో చేరుతుండటంతో టిడిపిలో జోష్ పెరిగింది. తాజాగా మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కోడూరు లక్ష్మిరెడ్డి, ఆయన అనుచరులు ఎన్డీఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. కాంగ్ర శంకరనాయుడు, పాతబిట్రగుంట ఉపసర్పంచ్ వాకా ప్రభాకర్‌రెడ్డి ఆయన అనుచరులు కూడా టిడిపిలో చేరారు. వీరందరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.వీరి చేరికతో బోగోలు మండలంలో టిడిపికి పూర్వవైభవం చేకూరిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, పలువురు నేతలు పాల్గొన్నారు.

## 3వ రోజు పోస్టల్ బ్యాలెట్‌లో 707 మంది ఓటు వినియోగించుకున్నారు

**కావలి, మే 7 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గానికి సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో మంగళవారం 707 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మూడు రోజులకు గాను 2 వేల 757 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 93.9 శాతం ఓట్లు పోలయ్యాయి. ఈ నియోజకవర్గంలో 2 వేల 933 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. 8వ తేది మిగిలిన ఉద్యోగులు కావలి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఓటు వేయవచ్చునని కావలి రిటర్నింగ్ అధికారి కె.శీనానాయక్ తెలిపారు.

## సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు నోట్‌బుక్స్,స్టేషనరీ వితరణ



**కావలి రూరల్, మే 7 ప్రభాతవార్త :** కావలి తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో వున్న 32 మంది పిల్లలకు నోట్‌బుక్స్, స్టేషనరీని కావలి పట్టణాని కి చెందిన పచ్చిపులుసు వెంకన్న, పార్వతి దంపతుల కుమారుడు పచ్చిప ులుసు వేదవ్యాస్ పుట్టిన రోజు సంద ర్భంగా వితరణ చేశారు. ఈ సందర్భం గా సంస్థ సభ్యులు, ప్రధానోపాధ్యా యులు నేలటూరి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పచ్చిపులుసు వేదవ్యాస్ పుట్టిన రోజును సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు. కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు నోట్‌బుక్స్, స్టేషనరీ వితరణ చేసిన పచ్చిపులుసు వెంకన్న, పార్వతి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. వేదవ్యాస్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతికి రూ. 1.50 కోట్లు నిధులు



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త - వైద్యం :** తెలుగుదేశం పార్టీ అధికారం చేపడతానే బీసీల అభ్యున్నతికి రూ. 1.50 కోట్ల నిధులను మంజూరు చేసి వారిని ఆదుకోనుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, నెల్లూరు నగర అభ్యర్థి నారాయణ కుమార్తె పొంగురు సింధూర పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక 3వ డివిజన్ ప్రశాంతి నగర్, మైపాడు రోడ్డు ప్రాంతంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింధూర మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీల సంక్షేమం కోసం రక్షణ నిధిని ఏర్పాటు చేస్తామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్, మత్స్యకారులకు వేట లేని సమయంలో 20 వేల రూపాయిలు సహాయం, నాయి బ్రాహ్మణులకు, దోభి ఘాట్ల నిర్మాణం, నెల్లూరు పట్టణాన్ని స్మార్ట్ సిటీగా చేయడం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. స్థానికంగా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రతి రోడ్డు గంటల మయంగా వుండి వర్షాలు వస్తే ఎన్నో ఇబ్బందులు వడుతుండేవారని ఆమె తెలిపారు. గత ఎన్నికల్లో నా తండ్రి నారాయణ ఈ ప్రాంతంలో తిరిగినప్పుడు వీరి కష్టాలను స్వయంగా చూసి ఇక్కడ సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయించారని ప్రజలు చెబుతుంటే నాకెంతో ఆనం దంగా ఉందన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని కార్యక్రమాలు పూ ర్తి చేస్తారని ఆమె భరోసా ఇచ్చారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ పొత్తూరి శైలజ, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చివరగా ఆమె నారాయణకి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

## సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త - వైద్యం :** ప్రజలకు సూపరిపాలన అందాలన్న, అం దించాలన్న అది ఒక్క తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుం దని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. మంగళవారం నగరంలోని 6వ డివిజన్‌లో రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని చెప్పారు. గతంలో నారాయణ నగరంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజే సారు. అధికారంలోకి రాగానే చేపట్టబోయే అభివృద్ధి పనులను గురించి వివరించారు. నేడు నగరంలో ఎక్కడ పర్యటిస్తున్న, అమ్మ మీరు మా ఇంటి ఆడపడుచు మీరు మాకు ఓటు అడగాల్సిన అవసరం లేదు. మేము ఖచ్చితంగా నారాయణకే ఓటు వేస్తాం, గతంలో ఈ ప్రాంతంలో పార్కులు, రోడ్లు, కాలువలు, మంచినీటి వసతి, నారాయణనే చేసింది. మా కోసం నెల్లూరు నగర అభివృద్ధి కోసం నారాయణని తప్పకుండా గెలిపిం చుకుంటామని ప్రజలు వారి నమ్మకాన్ని తెలియజేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలు పేద మహిళల అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తాయన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం రేపటి భావితరాల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ రావాలని, చంద్రన్న అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్ళకే పింఛన్ అందించను న్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో, బ్యాలెట్ బాక్స్‌లో నారాయణది మూడో నెంబర్ సైకిల్ గుర్తు, ఎంపి అభ్యర్థి బ్యాలెట్ బాక్స్‌లో వివిఆర్ రెండవ నెంబర్ సైకిల్ గుర్తు పైన మీ అమూల్యమైన ఓటును వేసి, ఎంపిగా వీపీఆర్, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణని, మంచి మెజారిటీతో గెలిపించాలని అందరినీ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, జనసేన , బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోవూరు నుంచి పలువురు టిడిపిలోకి చేరిక



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త - వైద్యం :** కోవూరు నియోజకవర్గం, కోవూరు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముసలి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం కోవూరు గ్రామ 3 వార్డుకు చెందిన వైసిపి కార్యకర్తలు సోమా గిరీష్, నాగూరు గోపి, ఉలవపాటి సన్ని, కిట్టు, వంశీ, శివ, చిన్న తదితరులు నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో, కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపిలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసన్న ఓటమి ఖాయమైందన్నారు. రాబోయేది టిడిపి ప్రభుత్వమేనన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ ంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

## మామయ్య మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ని గెలిపించండి...



**వరికుంటపాడు,మే7, ప్రభాత వార్త :** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు వచ్చి న తమ మామయ్య మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ని భారీ మెజారీ టీ తో గెలిపించాలనీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కోడలు నిహారిక రెడ్డి అన్నారు. మంగళవారం మ ండల కేంద్రమైన వరికుంటపా డు మండల జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి,మండల బిసి సెల్ అధ్యక్షుడు పోలుబోయిన మల్లికార్జున,సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్ ల ఆధ్వర్యంలో మేకపాటి కోడలు నిహారిక రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించి ,కరదీపికలను పంపిణీ చేసి,బ్యాలెట్ నమూనాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి మనిషి,ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడే నాయకుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఆశ్వీరదించాలనీ ఓటర్ల ను కోరారు.మామయ్యను గెలిపిస్తే ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామనీ హామి ఇచ్చారు.ఈ సందర్భంగా మహిళలు ,మండల నేతలు ఆమె ను పూల మాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.

## చిరస్మరణీయుడు అల్లూరి సీతారామరాజు



**బుచ్చి మే 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో వేసవిలో వినోదం,విజ్ఞానం కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు 1924 మే 7 వ తేదిన సీతారామరాజు బ్రిటిష్ వాళ్ళు బందించి చంపివేశారని ఆయన తెలిపారు. అల్లూరి స్ఫూర్తి తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి జిల్లాకు మాత్రమే కాకుండా యావత్ భారతదేశం ఆయన గురించి ఆయన త్యాగాన్ని నేటికి మరవలేకుండా ఉన్నారని అన్నారు. నేటి విద్యార్థులు ఆనాటి జాతీయ నాయకుల పోరాటాన్ని త్యాగాన్ని అవరచుకొని మన జీవితంలో దేశానికి కూడా కొంత స్దానం ఇవ్వాలాని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల పూర్వ విద్యార్ధి డాక్టర్ శ్రీహర్ష ( హర్షడెంటల్ బుచ్చిరెడ్డిపాళెం) వారు వ్యవహారించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి అలంకరణ చేసి పుష్పాంజిలి అర్పించారు.ఈ సందర్భంగా చిత్రలేఖన పోటీలో గెలుపొందిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిఫల్ సురేఖ,ఉపాధ్యాయని గిరిజ, విద్యార్దులు పాల్గోన్నారు.

## కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలి



**కావలి రూరల్, మే 7 ప్రభాతవార్త :** వైసిపి పాలనలో కావలి నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని టిడిపి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ఉపాధ్య క్షులు, ముసునూరు దివ్యాంగుల కాలనీ అ ధ్యక్షులు మండవ వెంకట్రావు తెలిపారు. మ ండవ వెంకట్రావు ఆధ్వర్యంలో విభిన్న ప్రతి భావంతులు, ప్రజలు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలనే ప్రచార కార్యక్రమంలో భాగంగా ముసునూరు రహదారి పరిస్థితిని చూపిస్తూ వాహనదారులకు, పాదాచారులకు, ప్రజలకు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయా లని దివ్యాంగులతో కలిసి కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. దానికి నిదర్శనం తుమ్మలపెంట రోడ్డు, ముసునూరు ప్రధాన రహదారేనని తెలిపారు. ఇలాంటి రహదారులే కాకుండా కావలి నియోజకవర్గంలో అధ్వానంగా తయారైన రోడ్లు ఎన్నో వున్నాయన్నారు. ఈ రోడ్లు అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంతో అనుభవం వున్న నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం వుందని తెలిపారు. దివ్యాంగుల ఆశాజ్యోతి నారా చంద్రబాబునాయుడు అని దివ్యాంగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నేతలు కోడూరు సోమయ్య, నన్నూరి మాధవరావు, జాన్, సురేష్, కుమారిబాబు, కుమారి చిన్న,ప్రళయకావేరిమస్తానమ్మ,సుబ్రమణ్యం,ఈశ్వరయ్య, గాలం మాలకొండయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రచారాలకే పరిమితం అవుతున్న పార్టీలు



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త - వైద్యం :** రాజకీయ పార్టీల నేతలు ప్రజల సంక్షేమం, అభివృద్ధిలను విస్మరించి, కేవలం ప్రచారాలకే పరిమితం అవుతున్నాయని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు డాక్టర్ శ్రీను నాయక్, విద్యాచరణ్, మోహన్ రెడ్డి, కిషోర్, వంకదారి శ్రీనులు ఆరోపించారు. మంగళవారం నగరంలోని రామచంద్ర రెడ్డ హాస్పిటల్‌లో వారు జన విజ్ఞానవేదిక పీపుల్స్ మ్యానిఫెస్టో బుక్ లెట్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం ప్రచార ఆర్భాటం, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి అంటూ కేవలం నినాదాలకే పరిమితం అవుతున్నాయని, ఆ విధంగా కాకుండ విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం, వారిని మద్యం - మాధక ద్రవ్యాలకు దూరం చేయడం చేయాలి. ప్రజలను అధిక ధరల నుండి విముక్తి చేయాలి, వారికి కల్తి కలుషితం లేని ఆరోగ్యకరమైన జీతాన్ని అందించాలి, విషపూరిత కాలుష్య పారిశ్రమల నుండి రక్షణ కల్పించాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి, శాస్త్రీయ సాంకేతిక రంగాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించి, వారిలో శాస్త్రీయ దృక్పథం కలిగించాలని నాయకులు తెలిపారు. ప్రజల్లో ఈ మానిఫెస్టో, కరపత్రాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని, నిజమైన అభివృద్ధికే ఓటు వేయాలని ప్రజలను కోరతామని అన్నారు.

## విద్యార్థులకు శాపంగా రెవిన్యూ అధికారులు ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయం చుట్టు ప్రదక్షణలు




**వరికుంటపాడు,మే7,ప్రభాతవార్త :** ఎన్నికల విధుల కోసమే తాము ఇక్కడకు వచ్చామనే సంకల్పంతో ఏ రెవిన్యూ కు సంబందించిన పనులు చేయకపోగా ,కనీసం విద్యార్థులకు అవసరమైన వివిధ ధృవీకరణ పత్రాలు కూడా మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తాను ఎన్నికలు విధులే నిర్వహిస్తానని తహశీల్ధార్ భీష్మించి కూర్చోవడంతో విద్యార్థులకు శాపంగా మారింది.కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రాలు,ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్ లు ఉన్నత చదువుల కోసం అవసరం కాగా ఆ సర్టిఫికెట్ లు కోసం వారం రోజులకు పైగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారుల్లో ఎలాంటి చలనం లేక పోగా తమకు ఆ సర్టిఫికెట్ ల మంజూరు చేయడం సంబందం లేనట్లు వ్యవహిరిస్తుండడం పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల విధుల పేరిట విద్యార్థులకు సరైన సమాధానం కూడా చెప్పక పోగా విద్యార్థుల జీవితాలతో రెవిన్యూ అధికారులు ఆడుకుంటున్నారు.విద్యార్థులకు ఏమి చేయాలో తెలియక నానా అవస్థలు పడుతున్నారు.విద్యార్థుల జీవితాలకు సంబందించిన విషయాల్లో రెవిన్యూ అధికారలు వ్యవహరిస్తున్న తీరుపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాబట్టి ఇప్పటికైన జిల్లా అధికారులకు విద్యార్థులకు న్యాయం చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.ఈ విషయం పై ప్రభాతవార్త తహశీల్ధార్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా తహశీల్దార్ స్పందించకపోవడం విశేషం.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకోవాలి

**కావలి రూరల్, మే 7 ప్రభాతవార్త :** ప్రస్తుత వైసిపి పాలనలో రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందని, తిరిగి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికలలో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్దులను గెలిపించుకుని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర తెలిపారు. మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో పట్టణంలోని 23వ వార్డులో కావలి నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని మంగళవారం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. నారా చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. అనంతరం మన్నవ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కావ్య కృష్ణారెడ్డిని, జిల్లా అభివృద్ధి చెందాలంటే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని నారా చంద్రబాబునాయుడుకు కానుకగా ఇవ్వాలన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సు ప్రయాణం ఉచితం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడుచులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అందే ప్రయోజనాలు, ఇతర పథకాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి, జవాంగుల మల్లికార్జున, ఆలా శ్రీను, వెంకట్‌రెడ్డి, వార్డు అధ్యక్షులు వర్దినేని వెంకటేశ్వర్లునాయుడు, అంబటి కిషోర్, అప్పల కళ్యాణచక్రవర్తి, అంబటి శ్రీనివాసులు, లెక్కల మురళి, లేళ్ల శ్రీను, సోమిశెట్టి బ్రహ్మయ్య, సిసికెఆర్, అళహరి సందీప్, కట్టమూరు శ్రీదేవి, గోసురవి, లెక్కల రమేష్, పూసల దామోదరం, 23వ వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపిలో చేరిన జనసేన సైనికులు



**అనంతసాగరం,మే7,ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జనసేన సైనికులు మంగళవారం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా సోమశిల వైసిపిన ఆయకులు , ప్రనముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి వారికి వైసిపి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సోమశిల వైసిపి నాయకులు , ఉప సర్పంచ్ షేక్ మహబూబ్‌బాషాఈ, బట్రెడ్డిపోలిరెడ్డి, గుండుబోయిన వెంకటరమణ, ఈశ్వరయ్య, కృష్ణయ్య, కాలేషా , బాబ్జీ, గంగయ్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాతూరులో హోరెత్తిన ప్రచార జోరు ఉమ్మడి అభ్యర్థి గెలుపే ధ్యేయం



**వింజమూరు,మే7,ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని పా తూరులో తెలుగుదేశంపార్టీ ఉమ్మడి అబ ్యర్థి ప్రచారం హోరెత్తింది. మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా గుడివద్దనుండి తెలుగుదేశంపార్టీ ప్రచారం ఇంటింటా సాగింది. కార్యక్రమానికి కాకర్ల సురేఖ స్థానిక టిడిపి నేతలతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా బాణాసంచా మోతలతో, పూలవర్షంతో బాండ్‌మేళాలతో ప్రచారం కొనసాగింది. ప్రతి ఇంటికి వెళ్ళి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు తెలుగుదేశంపార్టీ అభ్యర్థులైన కాకర్లసురేష్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉదయగిరి నియోజకవర్గంలో గడిచిన రెండు సంవత్సరాలుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అనేక రకాల సేవా కార్యక్రమాలతోపాటు యువతకు , మహిళలకు ఉపాది మార్గాలకొరకు బ్యూటీషియన్, డ్రైవింగ్, సంజీవిని ఆరోగ్యరథం ద్వారా వేలాదిమందికి ఆరోగ్య పరిక్షలు చేయించి ప్రజల ఆరోగ్య భద్రతకు కల్పించిన కాకర్ల సురేష్‌ను, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఒక ్కసారిఆశీర్వదించి ఓటువేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం సూపర్-6పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చేబ్రోలు వసంతరావు, జూపల్లి ఉమామహేశ్వరరావ్, మాజీ ఎంపిటిసి సభ్యులు గురజాల వెంకటరమణయ్య, మాజీ కన్వీనర్ యన్నం రామచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, వనిపెంట వెంకటకృష్ణారెడ్డి, షేక్ రఫి, మాజీ వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, మంచాల శ్రీనివాసులునాయుడు , భోజనపు ఆనంద్, వెంకటరత్నం, ఆరికొండ సురేష్, వెలుగోటి సురేష్, బండారు సత్యనారాయణ, గని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తమా పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వింజమూరు,మే7,ప్రభాతవార్త :** ఆస్మా వ్యాదిగ్రస్తులు అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణి, డాక్టర్ ప్రశాంత్‌లు పేర్కొన్నారు. మ ంగళవారం ప్రపంచ ఆస్త మా దినోత్సవం సందర్భంగా స్థానిక మాశిలామణి వై ద్యశాలలో ఆస్తమా వ్యాది నివారణ చర్యలపై రోగుల కు అవగాహన కల్పించారు. అనంతరం రోగులను పరిక్షించి ఆస్తమా అంటువ్యాధి కాదని అలరీ జ వలన వస్తుందన్నారు. వంశపారంపర్యంగా చలికాలంలో ఆస్తమా శ్వాశసతీసుకోవడం , వదిలేటప్పుడు పిల్లికూతలు , ఆయాసం ఎక్కువగా ఉంటుందన్నారు. ఆస్తమా రోగులు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని, దుమ్ము, ధూళి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హాస్పెటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 30 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరిక



**కావలి, మే 7 ప్రభాతవార్త :** దగదర్తి మండలం రంగసముద్రం పంచాయతీ ఐతంపాడు కొత్తూరు నుండి 30 వైసిపి కుటుంబాలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి టిడిపిలో చేరాయి. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎర్రబల్లి మురళి, హజరత్తయ్య, మస్తానయ్య, కలుపూరి నాగరాజు, ఫకీరయ్య, పొట్లూరు చిన్నబ్బయ్య, పొట్లూరు శీనయ్య, తదితర 30 వైసిపి కుటుంబాల వారు టిడిపిలో చేరారు. ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు వారికి టిడిపి కం డువాలు కప్పి తెలుగుదేశంపార్టీలోకి ఆహ్వానించారు.టిడిపి,బిజెపి,జనసేన నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణకార వృత్తిని కాపాడుకుందాం



**నెల్లూరు రూరల్,మే 7,ప్రభాతవార్త :** స్వర్ణకారుల వృత్తిని కాపాడుకుందాం అంటూ ది నెల్లూరు బులియన్ డై వర్కర్స్, కమ్మి మిషన్ వర్కర్స్, గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ అసోసియాషన్,ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు భజన వెంకట శేషయ్య ఆచారి హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడుతున్న కార్యవర్గం విధివిధానాలు తెలియజేశారు.ఈ సంఘం స్వర్ణకారుల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని ఆయన తెలిపారు.స్వర్ణ ఆభరణాలు,నూతన బైక్స్ లాజితో డిజైన్లు తయారు చేయడానికి ఆధ్యాత్మికమైన యంత్రాలు,పరికరాలు,మిషన్లు,తెప్పిస్తామన్నారు,నెల్లూరులోని స్వర్ణకార వృత్తిని కాపాడేందుకు ఈ సంఘం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు,సంఘ అధ్యక్షుడిగా పాండూరి మురళీకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా తిరుపతి సాయి ఆచారి,ఉపాధ్యక్షుడిగా కే.మహేష్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.సభ్యులందరికీ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పులినేని సదా శివయ్య ఆచారి,బుడంగుంట రామయ్య,ఆచారి,బిజెపి యశ్వంత్ సింగ్,లీగల్ అడ్వైజర్ కాకు మురళి కృష్ణ,ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్వర్ణకారులు పాల్గొన్నారు.

## మండల నాగమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చిన మేకపాటి కుటుంబం



**ఉదయగిరి,మే7,ప్రభాతవార్త :** దుత్త లూరు మండలం నందిపాడు గ్రామానికి చెందిన వైసిపీ నాయకులు భోగ్యం వెంకటేశ్వర్లు సహోదరి మండల నాగమ్మ గత రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది. ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబానికి అత్యంత సన్ని హిత కుటుంబాలలో ఒకటైన భోగ్యం వెంకటేశ్వర్లు సహోదరి చనిపోవడంతో విషయం తెలుసుకున్న మేకపాటి కుటుం బసభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురైయ్యా రని తెలిపారు. వెంటనే మేకపాటి కుటు ంబంలోని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,వైసీపీ యువనేత అభినవ్‌రెడ్డి, మేకపాటి శ్రీదేవి,మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి సతీమణి మేకపాటి మనీ మంజరి కుటుంబ సభ్యులు తరలివెళ్లి ఆమె భౌతిక దేహానికి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మండల నాగమ్మ భర్త అయినా మండల వెంకటసుబ్బయ్యను ఓదార్చి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు.

# వైసిపి విశ్వబ్రాహ్మణ సంఘం ముఖ్యనేత టిడిపిలో చేరిక



**కావలి, మే 7 ప్రభాతవార్త** కావలి వైసిపి ముఖ్యనేత, విశ్వబ్రాహ్మణ సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు కోటిలింగం ఆచారి వైసిపికి గుడ్‌బై చెప్పారు. మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆలా శ్రీనివాసులు, దేవరకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కోటిలింగం ఆచారి టిడిపిలో చేరారు. ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆయనకు టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి నుండి టిడిపిలోకి వరుస చేరికలు వుండటంతో వైసిపి బెంబేలెత్తిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కండ్లగుంట మధుబాబునాయుడు, చింతం బాబుల్‌రెడ్డి, వల్లేరు వెంకట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చి నుంచి పలువురు టిడిపిలోకి చేరిక



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త – వైద్యం :** కోవూరు నియోజకవర్గంలోని బుచ్చి పట్టణం 18వ వార్డు వైసిపికి చెందిన శేషయ్య, హరి కిషోర్‌ల ఆధ్వర్యంలో ఆ వార్డుకు చెందిన వైసిపి నాయకులు సురేష్, సుబ్రమణ్యం, సురేంద్ర రమేష్, మంగళవారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో, కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ ప్రశాంతి రెడ్డి టిడిపి కండువాలు కప్పి వారిని పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడఉతూ ప్రజాసేవ చేసేందుకై ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చిన వేమిరెడ్డి దంపతుల విజయం కోసం కృషి చేస్తానన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

# 51వ డివిజన్‌కి చెందిన వైసిపి నేతలు టిడిపిలోకి చేరిక



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త – వైద్యం :** నగరంలోని 51వ డివిజన్‌కి చెందిన పలువురు వైసిపి నేతలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దార్లవెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని జేమ్స్ గార్డెన్‌లో ఉన్న నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ కార్యాలయంలో రూప్‌కుమార్ సమక్షంలో కాయల కుమార్, కాయల విజయ్, సారీ, థామస్, ప్రాంచిస్, బాజీ, అంథోని, మధు, ఆరోగ్యస్వామి, వారి మిత్రబృందం తెలుగుదేశం పార్టీలో చేరారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

# సత్య కుమార్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి



**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త – వైద్యం :** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకుడు వై. సత్యకుమార్ పై అసత్య ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న జిల్లా బిజెపి కేంద్ర కార్యాలయంలో సీతారెడ్డి వంశీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సత్యకుమార్ బిజెపిలో అనేక పదవులను పొంది పార్టీ బలోపేతానికి కృషి చేశాడన్నారు. ఏ నాడు కూడా రూపాయి ఆశించకుండా సామాన్యుడి వెళ్ళినా అతనికి చేతనైన సహాయం చేసే వ్యక్తి సత్యకుమార్ అని కొనియాడారు. గతంలో వెంకయ్య నాయుడు దగ్గర కూడా ఓఎస్‌డిగా కూడా పనిచేశాడని ఆ సమయంలో కూడా సత్యకుమార్ ఎలాంటి అవినీతికి పాల్పడిన దాఖలాలు లేవన్నారు. భాస్కర్ నాయుడు అనే వ్యక్తి బిజెపిలో సభ్యత్వం లేని వ్యక్తిని అలాంటి వ్యక్తి సత్యకుమారిపై దుష్ప్రచారాలు చేయడం సరికాదని హెచ్చరించారు. డబ్బుల కోసం అవినీతి ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. భాస్కర్ నాయుడు, ధర్మవరంలో వై సత్య కుమార్ పై అనుచితంగా మాట్లాడడం సరికాదు. సత్యకుమార్‌ను జాతీయ కార్యదర్శిగా నియమించారంటే ఆయన నిజాయితీ అర్థం అవుతుంది. సత్యకుమార్ పై అసత్య ప్రచారం మంచిది కాదు. భాస్కర్ నాయుడు ఈ తీరును మార్చుకోవాలని, బిజెపితో సంబంధం లేని వ్యక్తి విమర్శలు చేయకూడదన్నారు. ధైర్యం ఉంటే నెల్లూరులో భాస్కర్ నాయుడు ప్రెసెమీట్ పెట్టి మాట్లాడాలన్నారు. ఎంతో మంది దగ్గర రకరకాల పనులు చేయిస్తానని డబ్బులు వండుకొని నెల్లూరు నగరాన్ని నుంచి పరారైన ఒక వ్యక్తి నువ్వు కూడా సత్యకుమార్‌ని విమర్శించడం ఆయన పై అసత్య ఆరోపణ చేయడం సరికాదని మరోసారి ఇలాంటి పనులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వంశీధర్ రెడ్డి హెచ్చరించారు. మరోసారి సత్యకుమార్ పై ఆరోపణలు చేస్తే నెల్లూరులోకి అడుగు పెట్టలేమని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం విజయకుమార్, యశ్వంత్ సింగ్, ఎరబోల్ రాజేష్, గుత్తా అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌కి అంతరాయం

**నెల్లూరు, మే 7, ప్రభాతవార్త – వైద్యం** నగరంలో బుధవారం పలు సబ్ స్టేషన్ల ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతుల కారణంగా 33/11 కిసాన్ నగర్ సబ్ స్టేషన్‌లోని 11 కేవి నవాబ్ పేట ఫీడర్ మరమ్మతులు కారణంగా పుల్లమ్మ సత్రం, కసుమ దళితవాడ, నజీర్ తోట, గాండ్ల వీధి, దబ్బాల సందు, ముకుంద పురం, రామచంద్రపురం తదితర ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నెల్లూరుటౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి తెలిపారు.

# టీడీపీలో చేరిన నూకవరం గ్రామస్తులు



**వలేటివారిపాలెం మే 7, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తెదేపాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెదేపా బీజేపీ జనసేన కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. మంగళవారం మండలంలోని నూకవరంలో దాచర్ల వెంకటరావు, కొండయ్యల ఆధ్వర్యంలో పలువురు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఐఎన్నార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డికి ఈ నెల 13న జరిగే పోలింగులో సైకలు గుర్తుపై ఓటేసీ అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ నియోజకవర్గానికి చెందిన వాడిగా అభివృద్ధి సంక్షేమమే పరమావదిగా పనిచేసి ప్రజలందరి మన్ననలు పొందే అవకాశం కల్పించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఇటీవల గ్రామంలో నియోజకవర్గ ప్రజలు వాస్తవికతను గుర్తించారని తదనుగుణంగా టీడీపీకి ప్రజలు బ్రహ్మరదం పడుతున్నారని వరించారు. చంద్రబాబునాయుడు నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరమన్న వాస్తవాన్ని ప్రజలు గమనించి ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ముందుకు సాగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు శిఖామణి, దార్లసుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూడండి జగన్మోహన్‌రెడ్డిని ఆదరించండి : మేకపాటి



**కలిగిరి, మే7, ప్రభాతవార్త :** ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజలకు మేలు చేసిన మన ముఖ్యమంత్రిని మరలా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసిపి ఉదయగిరి ఇన్‌చార్జి మేకపాటి రాజగో పాల రెడ్డి తెలిపారు. మంగళవారం కలిగిరి మండలంలోని కావలి ముస్తాపురం, పాతనాపురం, కొత్తపోట, క్రాకుటూరు, అనంతపురం తదితర గ్రామాలలో మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఇళ్ల వద్దకే అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అందుకనే ప్రజలుకూడా జగన్ అన్నప్రేమతో మరలా గెలించుకోవాలనే ఆలోచనలతో ఉన్నారు. ఇది గమనించిన విపక్ష పార్టీలన్నీ జగన్ని ఓడించలేమని కట్టకట్టుకొని కూటమిగా ఎన్నికలకు ముందుకొస్తున్నాయన్నారు. ప్రజలుకూడా అదేవిధంగా ఆలోచిస్తున్నాయన్నారు. మంచి చేసిన జగన్‌కే తమ ఓటువేసేందుకు ప్రజలు ఎప్పుడో సిద్ధపడ్డారని ఎన్నికూటములు వచ్చినా ఓటమి తప్పదన్నారు. ఉదయగిరి అభివృద్ధి మేకపాటి కుటుంబానికే సాధ్యమన్నారు. ఇప్పటివరకూ జరిగిన అభివృద్ధి మేకపాటి కుటుంబం చేసిందేనన్నారు. ఉదయగిరి ప్రాంతం వెనుబడిన ప్రాంతమని తమ కుటుంబం ఎప్పుడో గుర్తించి విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మేకపాటి వారి ఆస్తులు విద్యాలయాలుగా మారాయ న్నారు .ప్రజలు కూడా విపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మవద్దన్నారు. టిడిపి పాలనంతా అబద్దాలతోనే జరిగింద న్నారు. మంచిచేసిన వైసిపిని ప్రజలు ఆదరించాలని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కలిగిరి జడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, అకెం హజరత్‌రెడ్డి, మెట్టుకూరి రామిరెడ్డి, దేవిరెడ్డి హరిచ్చంద్రారెడ్డి, వెంకట సుబ్బయ్య, మెట్టుకూరి బాస్కర్‌రెడ్డి, మెట్టుకూరి రాంజీవిరెడ్డి, పాలావిష్ణువర్ధన్‌రెడ్డి, కోట కిషోర్‌రెడ్డి, తోకల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# నడమంత్రపు సిరితో కోవూరుకు ఒరిగిందేమీ లేదు



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వారికి టిక్కెట్ ఇవ్వకుండా చంద్రబాబు నాయుడు డబ్బుకు దాసోహమై కోవూరు నియోజ కవర్గానికి ఒక నడమంత్రపు సిరిని తెచ్చాడని, ఆమె వల్ల ఈ నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం తూర్పు అరుంధతివాడ, చుండుగుంట, విఘ్నేశ్వరపురం కాలనీ, చెర్లోపాలెం, పాటూరు ప్రాంతాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు ఆరేళ్లపాటు వైసీపీలో ఉండి రాజ్యసభ సభ్యునిగా, టీటీడీ దేవస్థాన సభ్యురాలిగా ఉంటూ తీరా ఒక ముస్లిం మైనార్టీకి, ఒక బీసీ వ్యక్తికి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ టిక్కెట్లు ఇస్తే ఈ వేమిరెడ్డి దంపతులు పార్టీ ఫిరాయించారని పేర్కొన్నారు. ఇటువంటి ఫిరాయింపు దారులకు రానున్న ఎన్నికల్లో కోవూరు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఒక్కటై ఈ ఎన్నికలకు వస్తున్నా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం సింహంలా సింగిల్‌గా వస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దించాలని ప్రతిపక్షాలు పదే పదే చెప్పడం అర్థరహితం అన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన అన్ని పథకాలు అమలు చేయడం ముఖ్యమంత్రి చేసిన నేరమా అన్నారు. తెలుగుదేశం పార్టీలాగా అలవికాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా పారిపోయిన వ్యక్తి చంద్రబాబు నాయుడే అన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికే పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీదే అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఆపకుండా వారి ముంగిటికే వలంటీర్ల ద్వారా పథకాలు అందించిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రియే అన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోసం వస్తున్న ప్రతిపక్షాలు కరోనా సమయంలో ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. తాము, తమ నాయకులు, అధికారులు, వలంటీర్లు ప్రజల్లో ఉండి వారికి ధైర్యం చెప్పామన్నారు. అన్ని ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. మీ ఇంటికి ఈ ఐదేళ్లలో అభివృద్ధి జరిగి ఉంటేనే నాకు ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డినే అన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఇప్పటికే ప్రజలు నిర్ణయించారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో పూర్తిగా అర్థరహితమన్నారు. రానున్నది వైసీపీ ప్రభుత్వమే అని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు గ్రామ పొలిమేర నుంచి మేళతాళాలు, మంగళవాయిద్యాల ప్రసన్నకుమార్‌రెడ్డిని పూల వర్షంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి, పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్, చిరంజీవి, అంజన్‌రావు, జుబేర్‌బాషా, ఆదిరెడ్డి, సుబ్బరాయుడు, ప్రసాద్, మల్లికార్జున, కె. ప్రసాద్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# 4 శాతం రిజర్వేషన్‌కి టిడిపి వ్యతిరేఖం కాదు



బుచ్చి మే 7 ప్రభాతవార్త 4 శాతం రిజర్వేషన్‌కి టిడిపి వ్యతిరేఖం కాదని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 6,7,8, వార్డులలో పర్యటించిన సందర్భంగా ఆమె మాట్లాడుతు తెలుగుదేశం హాయంలోనే ముస్లీంలకు పెద్ద పీట వేయడం జరిగిందని అన్నారు. కొంత మంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని అటువంటి వాటిని నమ్మవద్దని అమె కోరారు. చంద్రబాబునాయుడు 4 శాతం రిజర్వేషన్ కొన సాగిస్తామని తెలిపారు. మనకు సంక్షేమం, అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలని ఆమె సూచించారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో చేరింది కేవలం ఆర్థిక సపోర్టుకోసమేనని ఆమె తెలిపారు. చంద్రబాబు హయాంలో అద్భుతమైన ఇళ్ళు కట్టించబోతున్నారని ఆమె వివరించారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితిలో అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నింటిని పరిష్కరిస్తానని హమి ఇచ్చారు. నేను అందరిలాగా మాటలు చెప్పే వ్యక్తిని కాదని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. అనంతరం జాతీయ అధికారప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతు మా నాన్న పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి ఖాజనగర్ అంటే ప్రత్యేక అభిమానం అని ఆయన తెలిపారు. ఖాజనగర్ అభివృద్ధికోసం ఆయన కృషి చేశారని వివరించారు. ప్రజలందరు ఒక్కసారి ఆలోచించి వైసిపి నాయకులకు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గాఉన్న సమయంలో దుల్హాన్ పథకం, ముస్లీం మహిళలకు మైనార్టీలోన్లు, రంజాన్‌తోఫా ఇలా అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలందరు ఆలోచించి టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నియోజకర్గం నాయకులు హరిరెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మాదవ్, టిడిపినాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బచ్చాభాయి, వింజం రామానాయుడు ,షేక్ ఫర్వినా, బచ్చాభాయి, షబ్బీర్, అక్తర్, సర్దార్, నాయకులు జూగుంట పురుషోత్తమ్, కౌన్సిలర్ ప్రత్యూషా, సుమలత, బండ్ల కొండయ్య, వల్లూరు శ్రీనివాసులు, దుగ్గిశెట్టి హరినాద్, తిరువాయిపాటి నందకుమార్, పెద్దఎత్తున ముస్లీం మైనార్టీనాయకులు పాల్గోన్నారు.

# వైసిపి తీర్థం పుచ్చుకున్న టిడిపినాయకులు



**బుచ్చి మే 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాగులుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సత్తిపల్లి వెంకటసుబ్బయ్య, సత్తిపల్లి ప్రసన్న, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని వారు పేర్కున్నారు. పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కృష్ణారెడ్డి, వేణు, మహేష్, వినోద్‌కుమార్, వెంకటరమణయ్య తదితరులు పాల్గోన్నారు.

# జగన్ పాలనకు ఇక చమరగీతమే : వేమిరెడ్డి



**జలదంకి, మే7, ప్రభాతవార్త:** అవినీతి పాలనతో రాష్ట్రాన్ని అదోగతి పాల్జేసిన జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఇక చమరగీతమేనని ఎన్‌డిఎ నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశాడు. మండల కేంద్రమైన జలదంకిలో మంగళవారం ఉదయగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్‌తో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వైసిపి పాలనతో అభివృద్ధి శూన్యమన్నారు. పాలనలో అపార అనుభవమున్న నారా చంద్రబాబునాయుడుతో రాష్ట్రం ముందుకు పోతుం దని పేర్కొన్నారు. జగన్ ఆస్తులను తనఖాపెట్టడానికే జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారన్నారు. దానివల్ల మీఆస్తులమీద మీకు నియంత్రణ వుండదన్నారు. ఈచట్టం ప్రస్తుతం రాష్ట్రంలో పెద్ద ఇష్యూ అవుదుందని తెలి పారు. ఈ అవినీతి పాలన రేపు జరిగే సార్వత్రిక ఎన్నికల అనంతరంవుండదని నొక్కి వక్కా ణించారు. ఈయనను సాగనంపేందుకు ప్రజలు ఎపుడెపుడా అని తహతహలాడుతున్నారని అన్నారు. ఎంపిగా తనను, ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్‌ను తప్పక గెలిపించాలని కోరారు. కాకర్ల సురేష్ మాట్లాడుతు మెట్టప్రాంత ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే మాయిరువురికి ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. రైతు బిడ్డనైన నాకు కర్షకులు కడగండ్లు తెలుసునన్నారు. కావున రైతుల తలరాతమార్చేందుకు అన్ని విదాలా ప్రయత్నిస్తానని తెలియజేశారు. యువతకు భవిష్యత్తు నిస్తానన్నారు. కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇప్పటికే నియోజ కవర్గంలో సేవాకార్యక్రమాలు చేపట్టి ఎంతో చేశామన్నారు. అంతకు ముందు ఎన్నికల ప్రచారాన్ని మండలంలోని చినక్రాక నుంచి ప్రారంభమైంది. గ్రామ పొలిమేర్లలో నాయకులు గొర్రిపాటి యలమందారెడ్డి, శివారెడ్డి, కామేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో వేమిరెడ్డి, కాకర్లకు ఘన స్వాగతం లభించిం దిపూల వర్షం, బాణాసంచా పేళుళ్ళు, డప్పు వాయిద్యాల నడుమ సాగింది. పంచాయతీ ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. అలాగే 9వమైలుగ్రామంలో గంగపట్ల మాలకొండయ్య ఆద్వర్యంలో కనీవిని ఎరుగని రీతిలో ప్రజలు వెల్‌కమ్ చెప్పారు. పూలవర్షం కురిపించారు. వేమిరెడ్డిని దుశ్శాలువాతో ఘనంగ సన్మానించారు. అనంతరం జలదంకిలో అసలు షో మొదలైంది. స్థానిక హరిజనపాళెం సెంటర్‌వద్ద మండలం నలు మూలలనుంచి వచ్చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికారు. మహిళలు హారతు లిచ్చి దీవించారు. ఒక రకంగ చెప్పాలంటేజలదంకి రోడ్లన్నీ పసుపుమయమాయ్యాయి. చంద్రబాబునాయుడు తమ్ముని కుమారుడు నారా రోహిత్ ఇక్కడ స్పెషల్ అట్రక్షన్‌గ మారాడు. జగన్‌ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగాడు. ఈ ర్యాలీ మండల పార్టీ అధ్యక్షుడు పులిగుంట మదుమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో ఓహో అనిపించిం ది. మండల టిడిపి నాయకగణం ర్యాలీలో పాల్గొని సక్సన్ చేశారు.

# అరాచక శక్తులతో పోటీ చేయడం చాలా బాధాకరం



**నెల్లూరు రూరల్, మే 7, ప్రభాతవార్త** 25 ఏళ్లగా రాజకీయాల్లో ఉన్నప్పటికి ఎటువంటి అవినీతి మచ్చ లేకుండా, నిరంతరం అభివృద్ధిని ఆకాంక్షించి ప్రజాసేవకే నా జీవితాన్ని అం కితం చేస్తానని రూరల్ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. 2024లో జరుగుతున్న ఎన్నికలు నాకు చివరి ఎన్నికలని తర్వాత జరిగే ఎన్నికల్లో తాను పోటీ చేయనని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహించబోతున్న నెల్లూరు రూరల్ నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చాలా అభివృద్ధి జరిగిందని చెప్పుకునే విధంగా చిరస్థాయిగా అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోవాలన్నదే నా కోరిక అని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే తన చివరి ఎన్నికల్లో అసాంఘిక, అరాచక, అవినీతి ఆరోపణలు, దౌర్జన్యకాండలకు పాల్పడే దగాకోరులతో పోటీ పడాల్సిన పరిస్థితి రావడం అత్యంత బాధాకరంగా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు ఒక్కసారి తనకు, ప్రత్యర్థిగా నిలబడి ఉన్న శ్రీధర్ రెడ్డికి తేడాను గమనించి ఎవరైతే మనకు మేలు చేస్తారా, ఎవరి కాలంలో అయితే మనకు ప్రశాంతత సుపరిపాలన, అభివృద్ధి జరుగుతుందని ఆలోచించి ఓటు వేయాల్సిన బాధ్యత మీ అందరిపైన ఉందని ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పిలిచి రాజ్యసభ సీటు ఇవ్వడం జరిగిందని, ఆయన శ్రీమతికి రెండుసార్లు టిటిడి బోర్డు పదవితో పాటు, ఢిల్లీలో ప్రత్యేక పదవి ఇవ్వడం జరిగిందని, అయినా వారు ఇరువురు ఎటువంటి విశ్వాసం లేకుండా ఒక సామాన్య ముస్లీం సోదరుడికి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే సీటు ఇచ్చాడని అక్కసుతో దుర్మార్గంగా పార్టీ మారి నీడనిచ్చిన వారి పైనే పోటీ చేస్తున్నారని, అటువంటి వారికి తగిన గుణపాఠం మీ ఓటుతో చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2019 నాటి ఫలితాలే పునారావృతం అవుతాయని 10కి 10 ఎమ్మెల్యే సీట్లు, రెండు ఎంపి సీట్లను వైసిపి పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ఆదాల ధీమా వ్యక్తం చేసారు. 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ అధ్యక్షతన శ్రేయ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఆయన చెప్పారు. ఈ ఆత్మీయ సమావేశానికి నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి, సునంద రెడ్డి, కుమార్తె నేహారెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ వసుంధర, శ్రేయ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధినేత బాబు ఆగస్టస్, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, వైవి రామిరెడ్డి, లంకా రామ శివారెడ్డి, బిదవోలు శ్రీకాంత్ రెడ్డి, నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మి, సునంద, వారాల లక్ష్మి నారాయణ, కల్లూరు లక్ష్మీ రెడ్డి, శ్రేయ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఈబీసీ నేస్తం పథకాల నగదును అడ్డుకున్న చంద్రబాబు



నెల్లూరు రూరల్, మే 7, ప్రభాతవార్త పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎటువంటి వివక్షత లేకుండా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నగదును అడ్డుకున్న ఘనుడు చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పేద ఇంటి మహిళల సోదరీమణుల ఖాతాల్లోకి నేడు జమ కావాల్సిన డబ్బులను అడ్డుకున్న దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు అని ఆదాల చెప్పారు. గత రెండు నెలలుగా పింఛను ఇంటికి అందక ముసలివారు ఎంత ఇబ్బందులకు గురవుతున్నారో.. ఎంతమంది అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారో మనందరి కళ్ళముందే కనిపిస్తుందని అందుకు కారనం నారా చంద్రబాబు నాయుడు కోర్టులో కేసులు వేసి ముసలవారి కన్నీటికి కారకులు అయ్యారని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. వాలంటీర్లు పింఛను ఆరు గంటలకే అందిస్తే జగన్మోహన్ ంరెడ్డికి మంచి పేరు వస్తుందని, మహిళ ఖాతాల్లోకి నగదు జమైతే వైసిపి ప్రభుత్వానికి ప్రయోజనం చేకూరుతుందన్న దుర్మార్గపు ఆలోచనతో నారా చంద్రబాబు నాయుడు నగదు జమ కాకుండా కోర్టులో కేసులు వేసి, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకున్నారని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నేడు మహిళా సోదరీమణుల అకౌంట్లలో జమ కావాల్సిన విద్యా దీవెన, చేయూత, ఆసరా, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఈబీసీ నేస్తం వంటి సంక్షేమ పథకాల డబ్బులను వారి అకౌంట్‌లో పడకుండా చంద్రబాబు నాయుడు ఆపివేయడం జరిగిందని అందువల్లే ఆ నగదు ఆగిపోయిందని ఈ విషయాలు అన్నిటిని ప్రజలు ఒక్కసారి ఆలోచించి రానున్న ఎన్నికల్లో మన ఓటుతో దుర్మార్గపు ఆలోచనలతో ప్రజలకు సంకటం మారిన చంద్రబాబును శాశ్వతంగా ఇంటికి సాగనంపాలని వైసిపి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎటువంటి లంచాలు తావు లేకుండా నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి జమ అవుతున్న సంక్షేమ పథకాలు డబ్బులు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగాలంటే, అభివృద్ధి పరుగులు పెట్టాలంటే తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరు ప్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. తాను ఏనాడు ఎవరిని ఇబ్బంది పెట్టిన సందర్భాలు లేవని, దౌర్జన్యాలు, రౌడీయిజం ఆక్రమణలు, అవినీతి ఆరోపణలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడలేదని అలాంటి అవసరం కూడా తనకు లేదని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలియజేసారు. తాను కేవలం రాజకీయాల్లోకి ప్రజా సేవ చేసేందుకు మాత్రమే రావడం జరిగిందని, ఎమ్మెల్యేగా, ఎంపిగా, మంత్రిగా పనిచేసిన కేవలం అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించి ఆదిశగా అడుగులు ముందుకు వేయడం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ నెల 13వ తేదిన జరగనున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా తనకు, నెల్లూరు పార్లమెంటు ఎంపి అభ్యర్థిగా విజయసాయి రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచార రోడ్ షోకు విచ్చేసిన వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఆయా డివిజన్ల వైసిపి శ్రేణులు ప్రజలు మహిళలు యువకులు బ్రహ్మరథం పటట్టారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్ 32,33,34,35వ డివిజన్‌లో కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, ఇన్చార్జులు బెజవాడ మేఘనాథ్ సింగ్ అలగర ప్రభాకర్, కార్పొరేటర్ షేక్ ఫమీదా, షేక్ రియాజ్, కార్పొరేటర్ యాకసిరి వాసంతి, డివిజన్‌ల వైసిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.